
GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Happy 75th Independence Day
క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 12-08-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# చెరువు భూమికి ఎసరు..!

- అనంతారంలో రెండు ఎకరాల ప్రభుత్వ భూమిపై కబ్జా ఆరోపణలు
- బోరు వేసి సాగు.. మాజీ ప్రజాప్రతినిధికి నీటి సరఫరా అంటూ గ్రామస్తుల ఆరోపణలు
- అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన శూన్యం..! ఇరిగేషన్ శాఖ తీరుపై తీవ్ర విమర్శలు



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగష్టు 11(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామంలో చెరువుకు కేటాయించిన ప్రభుత్వ భూమిపై ఆక్రమణల ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. గ్రామంలోని 35వ సర్వే నంబర్‌లో చెరువుకు కేటాయించిన భూమిలో సుమారు రెండు ఎకరాలను పలానా వ్యక్తి ఆక్రమించి బోరు వేసి సాగు చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**"బోరు వేసి సాగు.."**

చెరువు భూమిలో బోరు ఏర్పాటు చేసి సాగు చేయడంతో పాటు, అక్కడి నుంచి మాజీ ప్రజాప్రతినిధికి నీటి సరఫరా జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వానికి చెందిన చెరువు భూమిని వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకోవడం ఎంతవరకు సమంజసమని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

2లో

# 18 నుంచి కేబీఆర్ రోడ్డు వన్‌వే: సీపీ

కేబీఆర్ పార్కు చుట్టూ వన్ వే ట్రాఫిక్ విధానాన్ని ఈనెల 18 నుంచి అమలు చేయనున్నట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. మంగళవారం బంజారాహిల్స్‌లోనికమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్‌తో కలిసి సీపీ వివరాలను వెల్లడించారు. హెచ్-సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా చేపడుతున్న ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణ పనుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులతో రహదారి విస్తీర్ణం తగ్గిపోవడంతో ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతుందని, ప్రమాదాలకు అవకాశం ఉందని సీపీ తెలిపారు.
ప్రయాణికుల భద్రత, సాఫీ ప్రయాణం కోసం ఈనెల 18 నుంచి వన్‌వే విధానాన్ని అమలు చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. వన్ వే ట్రాఫిక్‌తో ఇబ్బందులు ఎదురవ్వకుండా ఉండేలా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వన్‌వే మార్గాలకు అనుగుణంగా వాహనదారులు తమ ప్రయాణాన్ని ముందస్తుగా ప్లాన్ చేసుకోవాలని, అంబులెన్స్, ఫైర్ ఇంజన్ల వంటి అత్యవసర వాహనాల కోసం లేన్-2 ద్వారా ఆటంకం లేని మార్గాన్ని కల్పించాలని కోరారు. కేబీఆర్ పార్కు వాకర్లు, సందర్శకులు నిర్దేశిత ప్రాంతాల్లోనే తమ వాహనాలను పార్కు చేయాలని సూచించారు.



# ఫ్లైఓవర్ పై ఊడిన పైపు.. తప్పిన ప్రమాదం

వెంగళరావునగర్, ఆగస్టు 11: షేక్‌పేట ఫ్లైఓవర్‌పై ఏర్పాటు చేసిన వర్షపు నీటి పైపు సోమవారం రాత్రి అకస్మాత్తుగా ఊడి రోడ్డుపై పడింది. అదే సమయంలో అటుగా వెళ్తున్న ఓ వాహనదారుడిపై పైపు పడినప్పటికీ హెల్మెట్ ధరించి ఉండటంతో ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న షేక్‌పేట మాజీ కార్పొరేటర్ మహ్మద్ రషీద్ ఫరాజుద్దీన్ మంగళవారం సంబంధిత అధికారులతో కలిసి ఘటనాస్థలాన్ని పరిశీలించారు. రోడ్డుపై పడిన పీవీసీ పైప్‌ను అధికారులు తొలగించి,వర్షపు నీరు సజావుగా వెళ్లేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. పైప్‌లైన్లను పూర్తిగా తనిఖీ చేయాలని రషీద్ అధికారులకు సూచించారు.



# ఉద్యోగులు, ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి





**జి మన్మధ కుమార్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి మన్మధ కుమార్**

**యాదాద్రి భువనగిరి జిల్లా, ఆగష్టు 11(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో, చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని సవారియా కంపెనీలో మంగళవారం సైబర్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి. మన్మధ కుమార్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పాల్గొని ఉద్యోగులు, ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటీపీ , పిన్ , సివివి , పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ ఖాతా వివరాలను ఎవరికీ వెల్లడించకూడదని, గుర్తుతెలియని లింకులు, మెసేజ్‌లు, ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దని తెలిపారు. ఆన్‌లైన్‌లో పెట్టుబడులు, ఉద్యోగాలు, రివార్డులు, లోన్‌లు తదితర పేర్లతో వచ్చే మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే, యూపీఐ ద్వారా డబ్బులు పంపే ముందు వివరాలను సరిచూసుకోవాలని, అనుమానాస్పద లావాదేవీలు జరిగిన వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ నేరాల నివారణకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని, సైబర్ భద్రతపై అవగాహన పెంచుకోవాలని ఇన్స్పెక్టర్ జి. మన్మధ కుమార్ కోరారు.

# చెరువు భూమికి ఎసరు..!

**అధికారుల కళ్లకు కనిపించడంలేదా..?**

ప్రభుత్వ భూమి ఆక్రమణపై గ్రామస్తులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులు చేసినా చర్యలు లేకపోవడం వెనుక రాజకీయ పలుకుబడి ఉందా? అధికారుల నిర్లక్ష్యమే కారణమా? అంటూ గ్రామస్తులు నిలదీస్తున్నారు.

**"అండదండలతోనే ఆక్రమణలంటూ ఆరోపణలు"**

ప్రజాప్రతినిధుల అండదండలు ఉన్నాయనే ధైర్యంతోనే చెరువుకు కేటాయించిన ప్రభుత్వ భూమిని ఆక్రమించి సాగు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికారులే మౌనం వహిస్తే ఆక్రమణదారులకు అడ్డూ అదుపు లేకుండా పోతుందని గ్రామస్తులు మండిపడుతున్నారు

**"35వ సర్వే నంబర్‌పై సమగ్ర విచారణ చేయాలి"**

35వ సర్వే నంబర్‌లోని భూమిని అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. చెరువుకు ఎంత భూమి కేటాయించారు..? ప్రస్తుతం ఎంత మేర ఆక్రమణకు గురైంది..? బోరు ఎప్పుడు ఏర్పాటు చేశారు..? సాగు ఎవరి ఆధీనంలో ఉంది..? అనే అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతున్నారు.

**"కబ్జా నిజమైతే కఠిన చర్యలు తీసుకోవాలి"**

చెరువు భూమి ఆక్రమణ నిజమని తేలితే ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా ఆక్రమణను తొలగించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. చెరువులు, ప్రభుత్వ భూములు కబ్జాలకు గురికాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ వ్యవహారంపై ఇప్పటికైనా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు స్పందించి 35వ సర్వే నంబర్‌పై విచారణ జరిపి నిజానిజాలను ప్రజల ముందుంచుతారా..? లేక ఫిర్యాదులు ఫైళ్లకే పరిమితం అవుతాయా..?





# కమలానగర్ కాలనీలో ఘనంగా పలహారం బండి ఊరేగింపు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జిహెచ్ఎంసి 60వ డివిజన్ కమలానగర్ కాలనీలో నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలహారం బండి ఊరేగింపు కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ (టిఆర్ఎస్) పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. ?ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూపాల్ రెడ్డి, ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, సిద్ధల బీరప్ప, రాజిరెడ్డి, మదారి రమేష్ మరియు ఇతర నాయకులు పాల్గొని పలహారం బండి ఊరేగింపులో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ?ఈ సందర్భంగా నవభారత్ యూత్ అసోసియేషన్ నిర్వాహకులు నంద శ్రీనివాస్, అల్లం రమేష్, లప్ప లక్ష్మణ్, గోపిరెడ్డి సాయి మరియు కమిటీ సభ్యులు కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను ఘనంగా సన్మానించి, సాదరంగా స్వాగతం పలికారు. భక్తిశ్రద్ధలతో సాగిన ఈ ఊరేగింపులో కాలనీవాసులు, యూత్ సభ్యులు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పలహారం బండి ఊరేగింపులో యేల్మెటి అమరేందర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** రంగారెడ్డి జిల్లా పరిధిలోని మహేశ్వరం నియోజకవర్గం, జీహెచ్ఎంసీ పరిధిలోని జిల్లెలగూడ మరియు బాలాపూర్ డివిజన్లలో బోనాల పండుగ సందర్భంగా నిర్వహించిన పలహార బండి ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు టీపీసీసీ కార్యదర్శి యెలిమేటి అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ క్యారగారి శ్రీధర్, గజ్జెల రామచందర్, మాజీ కార్పొరేటర్లు పోరెడ్డి భాస్కర్ రెడ్డి, సిద్ధాల శ్రీశైలం, వంగేటి మధుసూదన్ రెడ్డి, రాజేష్ ఠాకూర్, ఓం ప్రకాష్, శ్రీనివాస్, రావుల లింగం, దాసరి కిరణ్, మైత్రి ఆనంద్, బల్వంత్ రెడ్డి, తాడ్కల నితీష్ కుమార్, ప్రశాంత్, సాయి కుమార్, వారికుపాల శ్రీకాంత్, శ్రీనివాస్, కిరణ్ కుమార్, జార్జ్ శ్రీశైలం, చింతపట్ల పవన్, సూరి, మేకల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.





## నారాయణ కాలేజీపై సమగ్ర విచారణ జరిపించాలి

**విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించాలి**

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్**

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, ఆగస్టు 11:** సంగారెడ్డి పట్టణంలోని నారాయణ కాలేజీ నిర్వహణకు సంబంధించి అన్ని ప్రభుత్వ అనుమతులు, గుర్తింపులు, రిజిస్ట్రేషన్లు, ఇతర చట్టబద్ధమైన పత్రాలపై సమగ్ర విచారణ జరిపించి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ డిమాండ్ చేశారు. కాలేజీ నిర్వహణకు అవసరమైన వివిధ శాఖల అనుమతులు, గుర్తింపులు ఉన్నాయా? రిజిస్ట్రేషన్లు, ఇతర పత్రాలు చెల్లుబాటులో ఉన్నాయా? విద్యార్థుల ప్రవేశాలు, ఫీజులు, సిబ్బంది వివరాలు నిబంధనల ప్రకారం ఉన్నాయా? కళాశాల ప్రాంగణంలో అధికారిక బోర్డు, అనుమతుల వివరాలను నిబంధనల మేరకు ప్రదర్శిస్తున్నారా? అనే అంశాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన కోరారు. సంబంధిత శాఖల అధికారులతో కలిసి కళాశాలను సమగ్రంగా తనిఖీ చేసి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని రమేష్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తక్షణమే స్పందించి విచారణ చేపట్టాలని, విచారణ అనంతరం నివేదికను అందించాలని కోరారు. ఈ మేరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు జిల్లా సమాచార అధికారికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రవి నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవి, మైనార్టీ జిల్లా అధ్యక్షులు నవాజ్, మునిపల్లి మండల అధ్యక్షులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రాచీన శివరామక్షేత్రాలయంలో శివ పార్వతుల మాస కళ్యాణమహోత్సవం

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ఆగస్టు 11 :** మునుగోడు మండల కేంద్రంలోని శ్రీ ప్రాచీన శివరామక్షేత్రాలయంలో మాస శివరాత్రి సందర్భంగా శివ పార్వతుల మాస కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు..సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్ శిష్యబృందం ఆధ్వర్య ములో కల్యాణ తంతు,పూజ కార్యక్రమాలు నిర్వ హించారు.. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి, తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు..



# అభివృద్ధి ఆగదు.. తప్పుడు ప్రచారాలకు తలొగ్గం..!!

- **కులమతాలకు అతీతంగా గ్రామాభివృద్ధే లక్ష్యం**
- **అభివృద్ధిని ఓర్చుకోలేక కొందరి దుష్ప్రచారం**
- **మహాదేవపూర్ సర్పంచ్ హసీనాబాను ఘాటు వ్యాఖ్యలు**



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో గ్రామాభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్న వేళ.. అభివృద్ధిని అడ్డుకునేలా కొందరు తప్పుడు ఆరోపణలు, దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారంటూ మహాదేవపూర్ గ్రామ సర్పంచ్ హసీనాబాను ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు ఎన్ని ఆరోపణలు చేసినా, ఎన్ని విమర్శలు చేసినా గ్రామాభివృద్ధి విషయంలో వెనక్కి తగ్గేది లేదని ఆమె స్పష్టం చేశారు.

### కులం కాదు..మతం కాదు.. అభివృద్ధే లక్ష్యం

మహాదేవపూర్ గ్రామంలో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని సర్పంచ్ హసీనాబాను పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి వర్గానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ.. కుల, మత, రాజకీయ భేదాలకు అతీతంగా ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. గ్రామంలో రహదారులు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు, ప్రజలకు అవసరమైన సదుపాయాల కల్పనతో పాటు స్థానికంగా ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆమె అన్నారు.

### అభివృద్ధిని ఓర్చుకోలేకేనా ఆరోపణలు?

గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్చుకోలేని కొందరు వ్యక్తులు కావాలనే తప్పుడు ప్రచారాలకు తెరలేపుతున్నారని సర్పంచ్ ఆరోపించారు. ప్రజల్లో అపోహలు సృష్టించే విధంగా నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే నేరుగా మా దృష్టికి తీసుకురావాలి. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం, తప్పుడు ప్రచారం చేయడం వల్ల గ్రామానికి ఎలాంటి ప్రయోజనం ఉండదు. అభివృద్ధిని అడ్డుకోవాలనే ఉద్దేశంతో ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా.. ప్రజల కోసం చేపడుతున్న కార్యక్రమాలు మాత్రం ఆగవు అని ఆమె స్పష్టం చేసినట్లు తెలిపారు.

### ప్రజల తీర్పే తుది తీర్పు..!!

తమ పనితీరును ప్రజలే గమనిస్తున్నారని, ఎవరు ఏ ప్రచారం చేసినా వాస్తవాలను ప్రజలు అర్థం చేసుకుంటారని సర్పంచ్ పేర్కొన్నారు. మాటలకంటే చేతల్లో అభివృద్ధి చూపించడానికే ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని, రాజకీయాలు, వ్యక్తిగత విమర్శలు పక్కనపెట్టి మహాదేవపూర్ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆమె కోరారు.

### ఆరోపణలు ఎన్ని వచ్చినా.. అభివృద్ధి మాత్రం ఆగదు

మహాదేవపూర్ గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని హసీనాబాను పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం, సమస్యలను పరిష్కరించడం, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించడం విషయంలో ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గబోమని స్పష్టం చేశారు. "ఎవరు ఆరోపణలు చేసినా.. ఎవరు తప్పుడు ప్రచారం చేసినా.. ప్రజల కోసం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఆగవు. విమర్శలకు సమాధానం మాటలతో కాదు.. అభివృద్ధి పనులతోనే ఇస్తాం" అనే ధీమాను సర్పంచ్ వ్యక్తం చేశారు.

# అడవుల సంరక్షణ అందరి బాధ్యత



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** అడవుల సంరక్షణ అందరి బాధ్యత అని కొత్త పోడు కొట్టకుండా ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న పాత పోడు భూములను మాత్రమే సాగు చేసుకోవాలని రైతులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య సూచించారు. మంగళవారం మండలంలోని నిమ్మగూడెం గ్రామంలోని ముసలమ్మ తోగు,తక్కెళ్లగూడెం ప్రాంతాల్లో పోడు భూముల సమస్య పై స్థానిక ఎస్సై టీవీఆర్ సూరి, అటవీ శాఖ అధికారులతో కలిసి యణయ్య పోడు భూముల వివాద సమస్యలపై గుత్తి కోయలతో చర్చించారు.ఈ సందర్భంగా యణయ్య మాట్లాడుతూ అటవీ శాఖ అధికారులకు వివాదంగా ఉన్న సమస్యను పరిష్కరించి పోడు భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా అధికారులు,రైతుల మధ్య సమన్వయంతో సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. తరతరాలుగా పోడు సాగుపై ఆధారపడి జీవిస్తున్న రైతుల జీవనోపాధికి కూడా ఇబ్బంది కలగకుండా మానవతా దృక్పథంతో వ్యవహరించాలని అధికారులను కోరారు.రైతులు ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూముల విషయంలో జోక్యం చేసుకోవద్దని,రైతులను ఇబ్బందులకు గురిచేసే విధంగా ట్రెంచ్‌లు కొట్టద్దని అధికారులకు విజ్ఞప్తి చేశారు.అధికారులు రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి,చట్టపరమైన పరిష్కార మార్గాలను అన్వేషించాలని కోరారు.అడవుల పరిరక్షణతో పాటు పోడు రైతుల జీవనోపాధికి రక్షణ కల్పించడం ప్రభుత్వ లక్ష్యంగా ఉండాలని రైతులకు అటవీ శాఖ మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్, అటవీ శాఖ సిబ్బంది,గుత్తి కోయ రైతులు పాల్గొన్నారు.

# బుక్స్ యూనిఫామ్ పేరుతో రూ.20 వేల వసూలు చేయడానికి ఉన్న శ్రద్ధ విద్యార్థుల భద్రతపై ఎందుకు లేదు

**శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలి**

**విద్యార్థుల ప్రాణ భద్రతతో చెలగాటమాడితే సహించేది లేదు**

**ఫీజులు వేల్లో.. భద్రత మాత్రం ప్రశ్నార్థకం!**

**ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగష్టు 11(క్రైమ్ మిర్రర్)** చౌటుప్పల్ శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలలో విద్యార్థుల భద్రతపై నెలకొన్న అనుమానాలు, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లపై ఆందోళనల నేపథ్యంలో అధికారులు తక్షణమే కళాశాలను తనిఖీ చేసి వాస్తవ పరిస్థితులను బయటపెట్టాలని ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో తిగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థుల నుంచి యూనిఫాం, బుక్స్ పేరుతోనే సుమారు రూ.20,000 వరకు వసూలు చేయడానికి యాజమాన్యానికి ఉన్న శ్రద్ధ, విద్యార్థుల ప్రాణ భద్రత కల్పించడంలో ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు.తల్లిదండ్రుల కష్టార్జితాన్ని ఫీజుల పేరుతో పీల్చుకోవడానికి మాత్రం ముందుంటారు... అదే విద్యార్థుల భద్రతకు అవసరమైన ఏర్పాట్లు చేయడంలో ఎందుకు వెనుకడుగు?" అని ఆయన తీవ్రంగా విమర్శించారు.కళాశాలలో ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని ఫైర్ సేఫ్టీ అధికారులు తక్షణమే ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా గ్రౌండ్ ఫ్లోర్‌లో అగ్ని ప్రమాదం జరిగితే ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్‌లో ఉన్న విద్యార్థులు సురక్షితంగా కిందికి ఎలా వస్తారని ప్రశ్నించారు."గ్రౌండ్ ఫ్లోర్‌లో మంటలు చెలరేగితే పై అంతస్తుల్లో ఉన్న విద్యార్థులకు అత్యవసర మార్గం ఏమిటి? ఒకే మార్గంపై ఆధారపడి వందలాది మంది విద్యార్థులు ఉంటే ప్రమాద సమయంలో వారి పరిస్థితి ఏమిటి? విద్యార్థుల ప్రాణాలకు ఎవరు బాధ్యత వహిస్తారు?" అని తిగుళ్ళ శ్రీనివాస్ ప్రశ్నించారు.విద్యార్థులను అత్యవసర పరిస్థితుల్లో సురక్షితంగా బయటకు తీసుకురావడానికి తగిన ఎగ్జిట్ మార్గాలు, ఫైర్ సేఫ్టీ పరికరాలు, అత్యవసర భద్రతా ప్రణాళికలు ఉన్నాయా లేదా అనే అంశాలపై అధికారులు సమగ్రంగా తనిఖీ చేయాలని అన్నారు.ఫీజులు వసూలు చేయడంలో మాత్రం వేగం... భద్రత కల్పించడంలో మాత్రం నిర్లక్ష్యమా? అని యాజమాన్యంపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.అదేవిధంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు కూడా తక్షణమే కళాశాలను తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. కళాశాలకు మంజూరైన సీట్ల సంఖ్య




ఎంత, వాస్తవంగా ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారు, ఒక్కో గ్రూపులో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, నిబంధనలకు అనుగుణంగా తరగతులు నిర్వహిస్తున్నారా, అర్హత కలిగిన నాణ్యమైన బోధనా సిబ్బంది ఉన్నారా లేదా అనే అంశాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కోరారు.కేవలం కార్యాలయాల్లో కూర్చొని ఫైళ్లను పరిశీలించడం కాకుండా, అధికారులు కళాశాలకు వెళ్లి విద్యార్థుల భద్రత, సీట్ల పరిమితి, బోధనా సిబ్బంది, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు, ఫీజుల వసూళ్లు తదితర అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని అన్నారు.విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని స్ట్రాతో పీల్చినట్టు ఫీజుల పేరుతో వసూలు చేయడం కాదు... ముందుగా వారి పిల్లల ప్రాణాలకు భద్రత కల్పించాలి" అని తిగుళ్ళ శ్రీనివాస్ ఘాటుగా విమర్శించారు.విద్యార్థుల భద్రత విషయంలో నిబంధనలు ఉల్లంఘించినట్లు అధికారుల తనిఖీల్లో తేలితే, సంబంధిత యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది.ఫీజులు వసూలు చేసుకునే హక్కు కావాలంటే విద్యార్థుల భద్రతకు బాధ్యత వహించాల్సిందేనని, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడితే ఎస్ఎఫ్ఐ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.విద్యార్థుల ప్రాణ భద్రతపై అధికారులు తక్షణమే స్పందించి, శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలపై సమగ్ర తనిఖీలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సుర్వి అరవింద్, వంశీ, నితిన్, లోకేష్,తేజ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల సమీక్షా సమావేశం

**అధికారులకు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ దిశా నిర్దేశం.**

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ (ఐ ఏ ఎస్ )ఆధ్వర్యంలో మంగళవారం డిప్యూటీ కమిషనర్లు మరియు ఇంజనీరింగ్ అధికారులతో ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. జోన్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, "వన్ డే - వన్ వార్డ్" కార్యక్రమం పురోగతిపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన కొత్త పనుల ప్రతిపాదనలు, మరియు ప్రస్తుతం కొనసాగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా, ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో డిప్యూటీ కమిషనర్లతో పూర్తి సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. నిర్దేశిత గడువులోగా పనులన్నీ నాణ్యతతో పూర్తి కావాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని అందరూ డిప్యూటీ కమిషనర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.






# బాధిత కుటుంబానికి అండగా నిలిచిన నాగ రమేష్

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు,శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడీష నాగ రమేష్ అండగా నిలిచి రూ, 5000 నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. వివరాలలోకి వెళ్తే మండలంలోని పూరేడుపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కొడారి శారద (26)ఇటీవల అనారోగ్య కారణాలతో చనిపోయింది. స్థానికులచే ఈ విషయం తెలుసుకున్న బాడిశ నాగరమేష్ మంగళవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి,ధైర్యం చెప్పి దశదిన కర్మలకు రూ, 5000 నగదును ఆర్థిక సహాయంగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూరేడుపల్లి మాజీ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొప్పుల మాణిక్యం,పార్టీ మండల సీనియర్ నాయకులు అయూబ్,సంపత్ రెడ్డి,ఈర్ల గోపాల్, యూత్ నాయకులు కొమరం వెంకటేశ్వర్లు,సింగ రాము, రాజకుమార్,ఎస్కే రహిమత్,జగన్,ఎస్కే అప్రోచ్, ఎండి నజ్జు, బాడిశ నవీన్,కొమరం పుల్లారావు, మునిగేలా మహేష్, మండల సంతోష్, నిట్టా బన్ను (శ్యామ్),ఇందారపు రమేష్, మంచెర్ల వంశీ, సోషల్ మీడియా వారియర్ మునిగేల నరేష్ పాల్గొన్నారు.

# ఘనంగా నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు..



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి సర్కిల్-49లో నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీ, డీఈ ఆనంద్, పారిశుద్ధ్య సిబ్బంది, నాగరాజు, శివయాదవ్ తదితరులు పాల్గొని నరసింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నరసింహారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# పెబ్బేరు సివరేజ్ ప్రాజెక్టుకు రూ.9.20 కోట్లు మంజూరు



**వనపర్తి ఆగస్టు 11 క్రైమ్ మిర్రర్:** పెబ్బేరు పట్టణంలో మురుగునీటి నిర్వహణ వ్యవస్థను ఆధునికీకరించేందుకు రూ.9.20 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. సివరేజ్ ప్రాజెక్టు పనులు చేపట్టనున్నట్లు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, పెబ్బేరు అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పెబ్బేరు అభివృద్ధే లక్ష్యంగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని చైర్మన్ పేర్కొన్నారు.

క్రైమ్ మిర్రర్





# చేనేత కార్మికులకు సహకార సంఘ సభ్యత్వ ధ్రువీకరణ ఆధారంగానే చేయూత పెన్షన్ అందించాలి

**చేనేత సహకార సంఘం అధ్యక్షులు చిలుకూరి శ్రీనివాస్**

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 11(క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పెన్షన్ పథకంలో చేనేత కార్మికుల పట్ల సమాన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ, ప్రమోద్ కుమార్ ను తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డిలను నారాయణపూరశీ చేనేత సహకార సంఘం అధ్యక్షులు చిలుకూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కల్లు గీత కార్మికులకు వారి సహకార సంఘ సభ్యత్వ ధ్రువీకరణ పత్రాన్నే అర్హతకు ప్రామాణికంగా గుర్తిస్తుండగా, చేనేత కార్మికులకు మాత్రం చేనేత జౌళి శాఖ ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరి చేయడం సమంజసం కాదని అన్నారు. చేనేత సహకార సంఘాల్లో సభ్యుల పూర్తి వివరాలు, సభ్యత్వం, వృత్తి సంబంధిత సమాచారం అధికారికంగా నమోదు చేయబడి ఉంటుందని, అలాంటి పరిస్థితిలో సహకార సంఘ సభ్యత్వ ధ్రువీకరణ పత్రాన్ని అంగీకరించకుండా అదనంగా శాఖ ధ్రువీకరణ కోరడం వల్ల పేద చేనేత కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అందువల్ల చేనేత సహకార సంఘ సభ్యత్వ ధ్రువీకరణ పత్రాన్నే చెల్లుబాటు అయ్యే ఆధారంగా గుర్తించి, సహకార సంఘంలో సభ్యత్వం కలిగి 50 సంవత్సరాలు పూర్తి చేసిన అర్హులైన పేద చేనేత కార్మికులందరికీ చేయూత పెన్షన్ మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.దఈ అంశంపై జిల్లా కలెక్టర్ కి ప్రభుత్వ దృష్టికి తీసుకెలలేని తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం కార్యదర్శి దోర్నాల అంజయ్య డైరెక్టర్లు మేకని యాదగిరి, సురపల్లి రాములు మేనేజర్ వెంకటేశం మేకల రామకృష్ణ, దోర్నాల శ్రీనివాస్ గుర్రం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## నేడు కల్వకుర్తిలో వాహనాల బహిరంగ వేలం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ నేరాల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను ఈనెల 12వ తేదీన బుధవారం రోజు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు కల్వకుర్తి ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో వాహనాల బహిరంగ వేలం నిర్వహిస్తున్నామని, ఆసక్తి గలవారు నిర్ణీత రుసుము చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని సీఐ పేర్కొన్నారు.




# యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్ ప్రాజెక్ట్ లపై సీపీఎం ప్రజా ఉద్యమం

- పాలకులు నిర్లక్ష్యం వీడి నిధులు విడుదల చేయాలి
- ఆగష్టు 29,30,31భువనగిరి నుండి హైదరాబాద్ పాదయాత్ర
- 31న ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద సీపీఎం మహాధర్నా
- సీపీఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగష్టు 11(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సాగు, తాగునీటి సమస్యలను పరిష్కరించడంలో గత, ప్రస్తుత పాలకులు పూర్తిగా విఫలమయ్యారని వాటి పరిష్కారం కోసం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ తెలిపారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో కీలక ప్రాజెక్టులుగా ఉన్న బస్వాపురం ప్రాజెక్టు, గంధమల్ల ప్రాజెక్టు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు, నవాబ్ పేట రిజర్వాయర్ ప్రాజెక్టు, చిన్న నీటి పారుదల కాలువలైన ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, బునాదిగాని, ఆసిఫ్ నహర్ కాలువ పునరుద్ధరణ పనులు పూర్తి చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 29, 30, 31తేదీలలో సీపీఎం చలో హైదరాబాద్ పేరిట రైతులు, నిర్వాసితులు,ప్రజలతో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 29న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి పాదయాత్ర ప్రారంభమై 31న హైదరాబాద్ ఇందిరా ధర్నా చౌక్ కు చేరుకుంటుందన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించే “ మహా ధర్నా “ లో రైతులు, వ్యవసాయ కార్మికులు, నిర్వాసితులు, వృత్తి దారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 90 శాతం పూర్తయిన బస్వాపురం ప్రాజెక్టుకు మిగతా నిధులు ఇవ్వడంలో జాప్యంపై వివరణ ఇవ్వాలన్నారు. సుమారు 420 కోట్లకు పైచిలుకు డబ్బులు నిర్వాసితులకు చెల్లించవలసి ఉందన్నారు. 80 కోట్లు మంజూరు చేసినట్లు చెబుతున్న ఫైనాన్స్ కమిటీ వద్ద సంవత్సరం నుండి నిధులు నిలిచిపోయాయి. అన్నారు. అరకోర, అత్తెసరు నిధులు కేటాయిస్తూ దశాబ్దాల తరబడి ప్రాజెక్టు పూర్తి చేయకుండా జాప్యం చేస్తున్నారని తెలిపారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగానే సీపీఎం పోరాటం చేస్తుందన్నారు. భూ నిర్వాసితుల రైతుల ఖాతాలో నిధులు జమ చేయాలన్నారు. పాలమూరి రంగారెడ్డి ప్రాజెక్టు ఎదుల రిజర్వాయర్ ద్వారా డిండి ప్రాజెక్టుకు నీళ్లు తేవాలన్నారు. డిండి ప్రాజెక్టు ద్వారా రాచకొండ ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసి రిజర్వాయర్ ద్వారా నారాయణపూర్, చౌటుప్పల్ మండలాల గ్రామాలకు గ్రావిటీ ద్వారా సాగు నీరు అందించాలని కోరారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా నవాబుపేటకు నీళ్లు ఇస్తామని సుమారు 15 సంవత్సరాల కింద కాల్వలు తోవ్వారని కానీ అందులో నీళ్లు లేక నిరుపయోగంగా ఉన్నాయన్నారు. ధర్మారెడ్డిపల్లి కాలువ వెడల్పు పనులు నిలిచిపోయాయి అన్నారు. పిలాయిపల్లి, బునాదిగాని కాలువల పనులు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. కాలువల కింద 30 కల్వర్టులు కట్టవలసి ఉందన్నారు. జిల్లాలో మూసి ప్రక్షాళన, గోదావరి జలాలు అనుసంధానంకై ప్రభుత్వం దగ్గర డిపిఆర్ లేదని విమర్శించారు. బస్వాపురం ప్రాజెక్టు ద్వారా చెరువులు నింపడానికి పూర్తిస్థాయిలో ప్రణాళికలు రూపొందించి నిధులు కేటాయించాలని, శామీర్పేట కాల్వ ద్వారా బొమ్మలరామారం, బీబీనగర్, భువనగిరి, పోచంపల్లి మండలాలకు సాగునీరు అందించాలన్నారు. ఈ నెల 16న సాగు తాగునీటి సమస్య పరిష్కారం కోసం వివిధ రాజకీయ పక్షాలతో, ప్రజాసంఘాలతో, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం భువనగిరిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 31న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహా ధర్నాకు పెద్ద ఎత్తున అన్ని వర్గాలు తరలిరావాలని యండి జహంగీర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్ పాల్గొన్నారు.

# నీటి కష్టాలకు చెక్ పెట్టే దిశగా సర్పంచ్ వల్లంల

**మిషన్ భగీరథ అధికారులతో సమీక్షా సమావేశం.**

**జనరల్ బాడీలో సమస్యపై గలమెత్తిన సంతోష్ యాదవ్.**

**సమస్య పరిష్కారం, తదితర అంశాలపై గ్రామ పంచాయతీలో మీటింగ్.**




**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని యరుగండ్లపల్లి గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా, ముందస్తు చర్యలు చేపట్టే దిశగా గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ చొరవ చూపుతున్నారు. ఇటీవల మండల స్థాయిలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో, గ్రామంలోని తాగునీటి సమస్యలపై సర్పంచ్ గళమెత్తి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచ్ సంతోష్ యాదవ్ ప్రస్తావించిన సమస్యపై స్పందించిన మిషన్ భగీరథ అధికారులు, యరుగండ్లపల్లి గ్రామాన్ని మంగళవారం సందర్శించారు. రానున్న రోజుల్లో నీటి కొరత ఏర్పడే అవకాశాలు, గ్రామంలో నీటి సరఫరా పరిస్థితి, ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై, సర్పంచ్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. గ్రామ ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలపై అధికారులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు తాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడటమే తన ప్రధాన బాధ్యతని అన్నారు. సమస్య వచ్చిన తర్వాత స్పందించడం కంటే, ముందుగానే సమస్యను గుర్తించి పరిష్కార మార్గాలను సిద్ధం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో అధికారులతో, నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. ప్రతి కుటుంబానికి సురక్షితమైన తాగునీరు అందేలా అవసరమైన చర్యల కోసం, అధికారులతో కలిసి పనిచేస్తానని సర్పంచ్ సంతోష్ యాదవ్ పేర్కొన్నారు. అనంతరం జల మహోత్సవంలో భాగంగా నిర్వహించిన ‘హర్ ఘర్ జల్’ కార్యక్రమంలో సర్పంచ్ పాల్గొన్నారు. గ్రామంలో నీటి సంరక్షణ, సురక్షిత తాగునీటి వినియోగం, ప్రతి ఇంటికీ నీటి సరఫరా లక్ష్యాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజా సమస్యలను జనరల్ బాడీ వేదికగా అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో గ్రామంలో క్షేత్రస్థాయి సమీక్ష నిర్వహించడం ద్వారా, సర్పంచ్ సంతోష్ యాదవ్ ప్రజా సమస్యల పరిష్కారంపై తన నిబద్ధతను చాటుకుంటున్నారని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

# దివంగత వలిగొండ మాజీ ఎంపీపీ తుమ్మల నరసయ్య 3 వ వర్ధంతి




**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగష్టు 11(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో నరసయ్య గూడెం దివంగత సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వలిగొండ మాజీ ఎంపీపీ తుమ్మల నరసయ్య,3 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన స్వగ్రామమైన నరసయ్య గూడెం,అరూరు. గ్రామాలలో ఘనంగా నిర్వహించారు ఈ రెండు గ్రామాలలో ఉన్న తుమ్మల నరసయ్య విగ్రహానికి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్,మాట్లాడుతూ తుమ్మల నరసయ్య సుదీర్ఘంగా కాంగ్రెస్ పార్టీలో ఏళ్ల తరబడి పార్టీ కోసం పని చేసి చివరి ప్రాణం పోయే వరకు కూడా కాంగ్రెస్ పార్టీ జెండాను వదలలేదని వారన్నారు ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరిచిపోలేని మని ఆయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలని కోరారు ఆయన బ్రతికున్నంత కాలం నిరంతరం ప్రజల మధ్యనే ఉండి పార్టీకి నిస్వార్థంగా సేవలందించాడని ఆయన చేసిన సేవలు ఏనాడు కూడా చెదిరిపోనివని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు వలిగొండ సింగల్ విండో చైర్మన్ గరిసె రవి,మత్స్యగిరి గుట్ట చైర్మన్ తుమ్మల శ్రీనివాస్, యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చెరుకు శివయ్య గౌడ్, జిల్లా కిసాన్ సెల్ నాయకులు బండారు నరసింహారెడ్డి, వలిగొండ మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి, వలిగొండ కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, తుమ్మల నరసయ్య సేవాసమితి అధ్యక్షులు ఆవుల సత్యనారాయణ, మత్స్య గిరిగుట్ట ధర్మకర్త తుమ్మల కర్ణాకర్ రెడ్డి.ఆరూరు గ్రామ ఉపసర్పంచ్ గుడ్డటి సత్యనారాయణ, బత్తిని కరుణాకర్,వలిగొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జానకి రాములు, వలిగొండ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైసొల్ల ప్రవీణ్, కొండూరు భాస్కర్, కొండూరు సాయి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొయ్య గురి మధు, మీసాల మచ్చ గిరి , గంగాపురం సతీష్, కాసుల వెంకన్న గౌడ్,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గుండు దానయ్య, వలిగొండ సింగిల్ విండో వైస్ చైర్మన్ జంగారెడ్డి,ఐటి పాముల రవీంద్ర ,కళ్లెం బాల శంకర్ , మత్స్య గిరి గుట్ట డైరెక్టర్లు రాధారపు రమేష్,కూర వెంకన్న, ఆరూరు మాజీ సర్పంచ్ జినుకల దానయ్య , తుమ్మల, నరసయ్య కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గడువులోగా సీఎంఆర్ బియ్యం అప్పగించాలి

**రైస్ మిల్లర్లకు అదనపు కలెక్టర్ ఆదేశాలు**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కస్టమ్ మిల్లింగ్ రైస్ (జవీ=) గడువు ముగిసేలోగా రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన బియ్యాన్ని పూర్తిస్థాయిలో ప్రభుత్వానికి అప్పగించాలని నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ (సివిల్ సప్లైస్) ఆదేశించారు. 2024--25 సీజన్‌కు సంబంధించి కస్టమ్ మిల్లింగ్ బియ్యం బకాయిలపై మంగళవారం నాగర్‌కర్నూల్‌లోని అదనపు కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి (డి సి ఎస్ ఓ), జిల్లా మేనేజర్ (డిఎమ్), రైస్ మిల్లర్లు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువు ప్రకారం ఆగస్టు 31, 2026లోపు మిల్లర్లు సీఎంఆర్ బియ్యాన్ని పూర్తిగా అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. 2024--25కు సంబంధించి మిగిలిన సీఎంఆర్ బియ్యాన్ని నిర్ణీత గడువులోగా నాటికి అప్పగించడంతో పాటు, ప్రతి మిల్లుకు రోజువారీ లక్ష్యాలను నిర్ణయించి వాటిని తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశించారు. అప్పగించిన సీఎంఆర్ బియ్యం నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా ఊీూు (ఖీఱతీ-ూఙవతీ్‌వ్రవ-ుఖుశ్రీఱ్‌ఙ) ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని సూచించారు. జాయింట్ పర్మిషన్ వాల్యూ (జీూఙ)లో ధాన్యం కొరత ఉన్నట్లు తేలితే, సంబంధిత మిల్లర్లపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిర్దేశిత గడువులోగా సీఎంఆర్ బియ్యం అప్పగించడంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత మిల్లర్లపై కఠిన చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.



లేఖ నెం.CS2/04/2025

తేది: 11.08.2026

**కస్టమ్ మిల్డ్ రైస్ (CMR) గడువు పొడిగింపు - రైస్ మిల్లర్లకు అదనపు కలెక్టర్ (పౌర సరఫరాలు), నాగర్‌కర్నూల్ జిల్లా కఠిన ఆదేశాలు**

రబీ 2024–25 సీజన్‌కు సంబంధించి కస్టమ్ మిల్లింగ్ బియ్యం (CMR) బకాయిలను వేగవంతంగా అప్పగించడంపై నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో ఉదయం **10:30 గంటలకు** అదనపు కలెక్టర్ (సివిల్ సప్లైస్) సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి (DCSO), పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ (DM) మరియు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం పొడిగించిన గడువు ప్రకారం, **ఆగస్టు 31, 2026** లోపు నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా సిఎమ్ఆర్ బియ్యాన్ని అందించాలని రైస్ మిల్లర్లకు స్పష్టమైన సూచనలు చేయడం జరిగింది.

KMS 2024–25 **రబీ** పంటకు సంబంధించిన మిగిలిన CMR బియ్యం మొత్తాన్ని తప్పనిసరిగా **31.08.2026** నాటికి అప్పగించాలి. ప్రతి మిల్లుకు రోజువారీ అప్పగింత లక్ష్యాలను (Day-to-day targets) నిర్ణయించి, రోజువారీ పురోగతిని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించడం జరిగినది. అప్పగించే బియ్యం KMS 2024–25 కాస్ట్ షీట్ మరియు FAQ (Fair Average Quality) నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. ఉమ్మడి భౌతిక తనిఖీ (JPV) లో ధాన్యం కొరత (shortage) ఉన్నట్లు తేలితే మిల్లర్లపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలియ జేయడం జరిగింది.

నిర్దేశిత గడువులోగా బియ్యం అప్పగించడంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత మిల్లర్లపై చట్టపరమైన చర్యలు

# ప్రభుత్వం తక్షణమే రెడ్డి కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలి



**ఆత్మకూరు(ఎం),ఆగస్టు11/క్రైమ్ మిర్రర్:** ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తక్షణమే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి సంఘం మండల అధ్యక్షులు బొబ్బల ఇంద్రా రెడ్డి డిమాండ్ చేశారు. మంగళ వారం నాడు ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన పట్టణ రెడ్డి సంఘం సమావేశంలో పలు తీర్మానాలు చేశారు.

**తీర్మానాలు:**

(1)రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల బడ్జెట్ కేటాయించాలి.(2)అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ శాఖల విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ అవకాశాల్లో ఈడబ్ల్యుఎస్ (జుఔ)10 % అమలు చేయాలి.(3)వ్యవసాయం చేసే 60 ఏళ్లు నిండిన ప్రతి రైతుకు పెన్షన్ మంజూరి చేయాలి.(4) ఆత్మకూరు(ఎం)మండల ప్రాంత రైతులకు తక్షణమే బునాదిగాని కాల్వ పనులను పూర్తి చేసి సాగు నీరు అందించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు యాస లక్ష్మా రెడ్డి , యాస పద్మా రెడ్డి, యాస ఇంద్రా రెడ్డి, యాస రాజలింగా రెడ్డి, పిన్నింటి మోహన్ రెడ్డి, బొబ్బల లాల్ రెడ్డి, బూరెడ్డి మల్లా రెడ్డి,పైళ్ల దామోదర్ రెడ్డి, నాగం లక్ష్మా రెడ్డి,పైళ్ల బుచ్చి రెడ్డి, నాగం యాది రెడ్డి,యాస శ్రీనివాస్ రెడ్డి, బొబ్బల అంజి రెడ్డి, సోలిపురం శ్రీనివాస్ రెడ్డి, నాగం మధుసూధన్ రెడ్డి, జక్క శివా రెడ్డి, కొండల్ రెడ్డి, కొల్లు కృష్ణా రెడ్డి, యాస కృష్ణా రెడ్డి, రామచంద్రా రెడ్డి, నాగం నర్సి రెడ్డి, సామ మల్లా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# సీఎంసీలో ఘనంగా బోనాల వేడుకలు..

**51 బోనాలతో ఊరేగింపు.. కోలాటం, పోతురాజు విన్యాసాలు ఆకట్టుకున్నాయి**

**సైబరాబాద్ క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బోనాల పండుగను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(సీఎంసీ) ఘనంగా నిర్వహించింది. మంగళవారం నాక్ క్యాంపస్ కార్యాలయంలో జరిగిన వేడుకలకు సీఎంసీ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అదనపు కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, ఉన్నతాధికారులు, ఎస్ ఎచ్ జీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యాలయం నుంచి పోచమ్మ ఆలయం వరకు 51 బోనాలతో భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. మహిళల సంప్రదాయ దుస్తులు, అలంకరించిన బోనాలు అందరినీ ఆకర్షించాయి. కోలాటం, పోతురాజు విన్యాసాలు పండుగకు ప్రత్యేక శోభను తెచ్చాయి. చివరగా కమిషనర్ ఆధ్వర్యంలో అధికారులు పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, తెలంగాణ ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్థించారు.

# పింఛన్ దరఖాస్తుల ప్రక్రియ షురూ

**చండూరు, క్రైమ్ మిర్రర్:** పింఛన్ దరఖాస్తుల ప్రక్రియ మంగళవారం నుంచి ప్రారంభమైంది.... వృద్ధాప్య పింఛన్ దరఖాస్తులు మినహా వితంతు,ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు,వికలాంగులు, చేనేత కార్మికులు,బోదకాలు, డయాలసిస్ వర్గాలకు చెందిన వారి నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు.. ఇందుకోసం ప్రత్యేకంగా దరఖాస్తు పత్రాన్ని కేటాయించారు. చండూరు మున్సిపాలిటీలో పింఛన్ దరఖాస్తుల ప్రక్రియ మొదటిరోజు ముమ్మరంగ సాగింది. వార్డుల వారిగా దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసిన వారు సైతం కొత్త దరఖాస్తు నింపి ఇవ్వాలని దరఖాస్తుదారులకు సూచిస్తున్నారు. ఈనెల 31 వరకు దరఖాస్తుల స్వీకరణ జరగనుంది. వచ్చిన దరఖాస్తులను వార్డుల వారిగా అధికారులు వచ్చి పరిశీలించనున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ పింఛన్ అవకాశాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, కమిషనర్ ఎల్. మల్లేశం తెలిపారు.






## సింగరేణి కి సంబంధించిన ఇనుప సామాగ్రిని పట్టుకున్న ఎస్ అండ్ పిసి సిబ్బంది

మందమర్రి టౌన్ ఆగస్టు 11 క్రైమ్ మిర్రర్ : సింగరేణి కి సంబంధించి ఇనుప సామాగ్రి వ్యానును దొంగతనంగా తరలిస్తుండగా మందమర్రి ఎస్ అండ్ పిసి సెక్యూరిటీ సిబ్బంది మంగళవారం స్వాధీనం చేసుకున్నామని ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ కె వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి కి సంబంధించిన ఇనుప సామాగ్రి ని బెల్లంపల్లికి చెందిన స్క్రాప్ వ్యాపారి ఎస్.కే. సలీమ్, ఏపీ 15 టీబీ 4555 నంబర్ గల ఐచర్ వ్యాన్‌లో తరలిస్తుండగా మందమర్రి జిఎం కార్యాలయం సమీపంలో పట్టుకున్నామని తెలిపారు.ఇనుప సామాను ఐచర్ వ్యాన్ లో తరలిస్తున్నారని ఇంటలిజెన్స్ కే శ్రీనివాస్ రావుకి నమ్మదగిన సమాచారం మేరకు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ కి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి జూనియర్ ఇన్స్పెక్టర్ బోయిన ఓదెలు, ఎస్ కే దాస్, జమిదర్ జి రాజయ్య ఇనుప సామాగ్రి వ్యాన్ వెంబడించి పట్టుకున్నారు.వ్యాన్‌ను ఎస్ అండ్ పిసి ఆఫీస్‌కు తరలించి దాని పరదా తీసి పరిశీలించగా అందులో సింగరేణికి చెందిన రోలర్స్, స్టాండ్స్ ఇతర ఇనుప సామాగ్రి ఉన్నాయని అన్నారు.అనంతరం సింగరేణి సామాగ్రితో ఐచర్ వ్యాన్ ను మందమర్రి పోలీస్ స్టేషన్కి ఇతరులించామని తెలియజేశారు.

## కుటుంబ పెద్దను కోల్పోయిన చిన్నారులకు యువత ఆర్థిక సహాయం


క్రైమ్ మిర్రర్, నాంపల్లి: నాంపల్లి మండలం కేతేపల్లి గ్రామంలో పల్లేటి వెంకటమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతూ స్వర్గస్తులైనారు. ఆమెకు చిన్న వయసు కలిగిన నలుగురు సంతానం. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ పెరికేటి రమేష్ మాట్లాడుతూ కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన తల్లి మరణించడంతో చిన్నారులు శోకసముద్రంలో వున్న వారి పరిస్థితిని అర్థం చేసుకున్న స్థానిక గ్రామ పెద్దలు యువత వారికి సహాయ సహకారాలు అందించాలనే దృఢ నిశ్చయంతో 46,300/- రూపాయలను సమకూర్చి ఆ చిన్నారులకు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు స్థానిక ఉప సర్పంచ్ పల్లేటి దీపిక వెంకటేష్, వార్డు మెంబర్లు వడ్లకొండ ప్రవీణ్, ఆంజనేయులు, పెద్దలు, పల్ల సైదులు, ఉగ్గపల్లి గిరి, దండిగ లింగయ్య, శంకరయ్య యువత రాజబోయిన అశోక్, వడ్లకొండ ప్రసాద్, ఆకులపల్లి నరేష్, రేగోజు రాఘవేంద్ర, శంకర్, మహేష్, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.



# ఎరువుల విక్రయాల్లో పారదర్శకతకు ఎఫ్‌ఎఫ్‌ఎస్ యాప్

### ఆగస్టు 13 నుంచి నాగర్‌కర్నూల్‌లో అమలు

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: రైతులకు ఎరువుల పంపిణీ మరింత పారదర్శకంగా జరగడంతో పాటు ఎరువుల ఇతర అవసరాలకు మళ్లకుండా నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఫ్‌ఎఫ్‌ఎస్ (ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్) యాప్ను నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆగస్టు 13, 2026 నుంచి అమలు చేయనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం. చంద్రశేఖర్ తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలోని 12 జిల్లాల్లో ఎఫ్‌ఎఫ్‌ఎస్ యాప్ అమలులో ఉండగా, ఆగస్టు 13 నుంచి నాగర్‌కర్నూల్‌తో పాటు మరో 9 జిల్లాల్లో ఈ విధానం అందుబాటులోకి రానుంది. దీంతో జిల్లాలోని అన్ని రకాల ఎరువుల బుకింగ్, విక్రయాలు ఎఫ్‌ఎఫ్‌ఎస్ యాప్ ద్వారానే నిర్వహించనున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న యూరియా యాప్‌ను ఆగస్టు 12వ తేదీ సాయంత్రం 5 గంటలకు నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఆగస్టు 13 నుంచి ఎఫ్‌ఎఫ్‌ఎస్ యాప్‌లో రైతులు తమకు అవసరమైన అన్ని రకాల ఎరువులను బుక్ చేసుకోవాలి. బుకింగ్ అనంతరం రైతులకు అందించే క్యూఆర్ కోడ్ను సంబంధిత డీలర్ వద్ద చూపించి ఎరువులు పొందవచ్చని పేర్కొన్నారు. డీలర్ పీఓఎస్ (పాస్) పరికరంలో క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసిన అనంతరం రైతులకు ఎరువులు విక్రయించనున్నారు. ఎఫ్‌ఎఫ్‌ఎస్ యాప్‌లో బుకింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి ఎరువుల డీలర్ ఒక వాలంటీర్‌ను నియమించుకోవాలని అధికారులు సూచించారు. అలాగే ఏడీఏలు, ఏఓలు తమ పరిధిలోని డీలర్లు, వాలంటీర్లకు అవసరమైన అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆగస్టు 12న జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో డీలర్లు, వాలంటీర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం సుమారు 13,060 టన్నుల వివిధ రకాల ఎరువులు అందుబాటులో ఉండగా, అందులో సుమారు 5,632 టన్నుల యూరియా నిల్వ ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఎరువుల నిల్వలు, సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. రైతులు తమకు అవసరమైన ఎరువులను ఎఫ్‌ఎఫ్‌ఎస్ యాప్ ద్వారా ముందుగానే బుక్ చేసుకుని కొనుగోలు చేసుకోవాలని సూచించారు. ఎఫ్‌ఎఫ్‌ఎస్ యాప్ అమలులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా డీలర్లు, వాలంటీర్లు, వ్యవసాయ శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎం. చంద్రశేఖర్ సూచించారు.



పత్రికా ప్రకటన తేదీ: 11.08.2026

జిల్లా వ్యవసాయ శాఖ – నాగర్ కర్నూల్

**FFS యాప్ ద్వారా పారదర్శకంగా ఎరువుల విక్రయాలు**

రైతులకు ఎరువుల పంపిణీ మరింత పారదర్శకంగా జరగడంతో పాటు, ఎరువులు ఇతర అవసరాలకు మళ్లకుండా నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన **FFS (Framework for Fertilizer Sale) యాప్ నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆగస్టు 13, 2026 నుండి అమలులోకి రానుంది.** ప్రస్తుతం రాష్ట్రంలోని 12 జిల్లాల్లో FFS యాప్ అమలులో ఉండగా, ఆగస్టు 13 నుండి నాగర్‌కర్నూల్ జిల్లాతో పాటు మరో 9 జిల్లాల్లో ఈ యాప్ అమలు కానుంది. ఆగస్టు 13 నుండి జిల్లాలో అన్ని రకాల ఎరువుల బుకింగ్ మరియు విక్రయాలు FFS యాప్ ద్వారానే జరుగుతాయి.

ప్రస్తుతం అమలులో ఉన్న యూరియా యాప్ ఆగస్టు 12 రోజు సాయంత్రం 5 గంటలకు నిలిపివేయబడుతుంది. ఆగస్టు 13 నుండి FFS యాప్‌లో రైతులు తమకు అవసరమైన అన్ని రకాల ఎరువులను బుక్ చేసుకోవాలి. బుకింగ్ అనంతరం రైతులకు అందే QR కోడ్‌ను సంబంధిత ఎరువుల డీలర్‌కు చూపిందాలి. డీలర్ PoS పరికరంలో QR కోడ్‌ను స్కాన్ చేసిన అనంతరం రైతులకు ఎరువులను విక్రయిస్తారు.

రైతులకు FFS యాప్‌లో బుకింగ్ ప్రక్రియలో సహాయం చేసేందుకు ప్రతి ఎరువుల డీలర్ ఒక వాలంటీర్‌ను నియమించుకోవాలని సూచించారు. ADAలు, MAOలు తమ పరిధిలోని డీలర్లు, వాలంటీర్లు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులకు FFS యాప్ వినియోగం, బుకింగ్ మరియు విక్రయ విధానంపై ఆగస్టు 12న శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమం కూడా ఆగస్టు 12న ఉదయం 11:00 గంటలకు ఆన్‌లైన్ ద్వారా నిర్వహించబడుతుంది.

జిల్లాలో ప్రస్తుతం సుమారు 13,060 టన్నుల వివిధ రకాల ఎరువులు, అందులో సుమారు 5,632 టన్నుల యూరియా అందుబాటులో ఉన్నది. ఎరువుల నిల్వలు, సరఫరా సమృద్ధిగా ఉన్నందున రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రైతులు తమకు అవసరమైన ఎరువులను FFS యాప్ ద్వారా ముందుగానే బుక్ చేసుకుని కొనుగోలు చేయాలి. FFS యాప్ అమలులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా డీలర్లు, వాలంటీర్లు మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

M. చంద్ర శేఖర్
జిల్లా వ్యవసాయ అధికారి
నాగర్ కర్నూల్

# ప్రకృతి వ్యవసాయంతో నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

ఆత్మకూరు(ఎం),ఆగస్టు11/క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామం మంగళవారం రోజు పల్లెర్ల రైతువేదిక కార్యాలయం నందు వ్యవసాయ శాఖ, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతు శిక్షణ కార్యక్రమంలో భాగంగా "ప్రకృతి వ్యవసాయం అనే అంశంపై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆత్మ డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్ట్ దేవ్ సింగ్ మాట్లాడుతూ, ప్రస్తుతం సాగులో పెరుగుతున్న రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని క్రమంగా తగ్గిస్తూ, నేలలో సహజ జీవసారం మరియు సూక్ష్మజీవుల కార్యకలాపాలను పెంపొందించే విధంగా వ్యవసాయం చేయడమే ప్రకృతి వ్యవసాయం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించడంతో పాటు నేల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని వివరించారు.ఈ విధానంలో సేంద్రియ పదార్థాల వినియోగం, పంట అవశేషాల నిర్వహణ, పచ్చిరొట్ట ఎరువుల సాగు, అంతర పంటలు, మిశ్రమ పంటలు, పంటల మార్పిడి వంటి పద్ధతులను రైతులు పాటించాలని సూచించారు.అలాగే ఆలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ ఎ సుధాకర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో సుభాష్ పాలేకర్ విధానంలో వాడే బీజామృతం, జీవామృతం, నీమాస్త్రం,బ్రహ్మాస్త్రం,అగ్ని అస్త్రం, దశపర్ణి కషాయం తదితరాలను రైతులు వ్యవసాయంలోకి తీసుకురావడం ద్వారా రసాయన రహిత ఆహార ఉత్పత్తులను తయారుచేసుకోవచ్చని తెలిపారు.అదేవిధంగా ఆలేరు సహాయ వ్యవసాయ సంచాలకులు కె.నిర్మలా మాట్లాడుతూ రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు



తదితరాలను పంటల మార్పిడి, అంతర పంటలు, మిశ్రమ పంటల రూపంలో సాగు చేయాలని సూచించారు. దీనివల్ల నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు వాతావరణ మార్పుల ప్రభావాన్ని తట్టుకునే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.శ్రీనివాస్,గ్రామ సర్పంచ్ తండ మంజుల,పిఏసిఎస్ డైరెక్టర్ కోడిత్యాల పద్మ నరేందర్ గుప్తా, స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.అశోక్ కుమార్, మాజీ జెడ్పిటిసి కోడిత్యాల నరేందర్ గుప్తా,మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ తండ నర్సింహా,మండల విస్తరణ అధికారులు బి.రాజశేఖర్,ఎ.వేణు, కె.క్రాంతి,సౌమ్య మరియు శిక్షణలో రైతులు ఎదుల్లా మల్లారెడ్డి, మాధవ రెడ్డి,సోలిపురం యాదిరెడ్డి,మేడి రామలక్ష్మయ్య,పాలేం నర్సింగరావు,ఏనుగు మధుసూదన్ రెడ్డి,లోడి నాగరాజు,లింగస్వామి, మచ్చగిరి,మేడి లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మోటకొండూర్ మండల నూతన ఎస్సై, బి కుమారస్వామి యాదవ్ ని సన్మానించిన నాంచారిపేట గ్రామ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు

ఆత్మకూరు(ఎం),ఆగస్టు11/క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం నాంచారిపేట గ్రామ సర్పంచ్ బెల్లి మల్లేష్,బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంది వెంకట్ రాంరెడ్డి, నాయకులు పీసరి మల్లారెడ్డి, పైళ్ల దయాకర్ రెడ్డి, మోటకొండూరు మండలానికి బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన నూతన ఎస్సై బి కుమారస్వామి యాదవ్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల విషయంలో సహకారాన్ని అందించాలని సూచించారు.



# బిజెపిని గద్దె దింపడమే లక్ష్యంగా సిపిఐ జాతీయ సమితి ఆధ్వర్యంలో ప్రచార జాత

**ఆత్మకూరు(ఎం)మండలానికి చేరుకున్న సిపిఐ ప్రచార జాత**

**మార్పు రావాలి ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి**

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపైన నాయకుల ధ్వజం**




**ఆత్మకూరు(ఎం),ఆగస్టు11/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సిపిఐ జాతీయ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార జాత కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆలేరు నియోజకవర్గంలో ఆగస్టు 10 ,11 తేదీలలో ప్రచార జాతలో గ్రామ గ్రామాన తిరుగుతూ బిజెపి అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లో తీసుకెళ్తూ వారిని చైతన్య పరుస్తూ బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా భారతదేశ వ్యాప్తంగా సిపిఐ జాతీయ సమితి ఆధ్వర్యంలో ప్రచార జాతాలు నిర్వహిస్తున్నారనీ తెలిపారు. పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ , నిత్యవసర సరుకుల ధరల వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ పెట్టుబడిదారుల చేతుల్లో దేశాన్ని తాకట్టు పెట్టారని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోకుంటే భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు చేడే చంద్రయ్య, బోలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు,కుసుమని హరిశ్చంద్ర , బండి జంగమ్మ, రాష్ట్ర చేనేత సంఘం ప్రధాన కార్యదర్శి పాసికంటి లక్ష్మీ నరసయ్య, మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, సహాయ కార్యదర్శి ఎండి నయీమ్, మండల కార్యవర్గ సభ్యులు యాస బుచ్చిరెడ్డి, జక్కు దయాకర్ రెడ్డి, జల్లి రాములు, సోలిపురం లింగారెడ్డి,గుర్రం రాజమణి,కలవల నరసయ్య, కసర బోయిన సత్తయ్య, మారుపాక అంజయ్య , సుంకరి రామచంద్రు,మజ్జిగ నరసయ్య, అల్లంశెట్టి వెంకటేష్ లతో పాటు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# తేనెటీగల పెంపకంతో రైతులకు అదనపు ఆదాయం.





**జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరామిరెడ్డి**

**మిత్ర ఫౌండేషన్ చైర్మన్ నిమ్మల రామచంద్రయ్య**

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 11 (క్రైమ్ మిర్రర్):.** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం మహ్మదాబాద్ గ్రామంలో రైతు మల్లేపల్లి ప్రముఖ్ రెడ్డి నిర్వహిస్తున్న వ్యవసాయ క్షేత్రంలో చేపడుతున్న తేనెటీగల పెంపకం ను జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరామిరెడ్డి సందర్శించారు. తెలంగాణ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'రైతు నేస్తం' కార్యక్రమంలో భాగంగా ఈ పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ క్షేత్రంలో తేనెటీగల పెంపకం, వాటి సంరక్షణ, తేనె సేకరణ విధానం తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. వ్యవసాయంతో పాటు తేనెటీగల పెంపకాన్ని అనుబంధ ఉపాధి మార్గంగా చేపట్టడం ద్వారా రైతులు అదనపు ఆదాయాన్ని పొందే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరామిరెడ్డి తెలిపారు. తక్కువ స్థలంలోనే తేనెటీగల పెంపకాన్ని నిర్వహించడంతో పాటు పంటల పరాగసంపర్కానికి ఇవి ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు.మిత్ర ఫౌండేషన్ చైర్మన్ నిమ్మల రామచంద్రయ్య మాట్లాడుతూ తేనెటీగల పెంపకం ద్వారా ఉత్పత్తి చేసే స్వచ్ఛమైన తేనె వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు, ప్రజలకు వివరించారు. సహజ పద్ధతుల్లో సేకరించే స్వచ్ఛమైన తేనెకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, నాణ్యతతో కూడిన తేనెను ఉత్పత్తి చేసి నేరుగా వినియోగదారులకు అందించడం ద్వారా రైతులు మెరుగైన ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. తేనెటీగల పెంపకాన్ని వ్యవసాయానికి అనుబంధంగా అభివృద్ధి చేసుకుంటే రైతులకు ఏడాది పొడవునా అదనపు ఆదాయ మార్గం ఏర్పడుతుందని ఆయన అన్నారు. అంతేకాకుండా తేనెటీగల ద్వారా పంటల పరాగసంపర్కం పెరగడం వల్ల పంట దిగుబడులు కూడా మెరుగుపడే అవకాశం ఉందని వివరించారు. రైతులు సంప్రదాయ వ్యవసాయంతో పాటు ఆధునిక, అనుబంధ వ్యవసాయ పద్ధతులపై దృష్టి సారించాలని సూచించారు. రైతులు తేనెటీగల పెంపకం, తేనె సేకరణ, శుద్ధి, ప్యాకేజింగ్, మార్కెటింగ్ వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ ఆదాయాన్ని పెంచుకునేందుకు రైతులు ముందుకు రావాలని అధికారులు, నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.పూజ, ఏఇవో కె.రాజేష్, రైతులు మాధవరెడ్డి, మల్లేపల్లి ప్రముఖ రెడ్డి, అంజిరెడ్డి, ఏపూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# వీరనారి చాకలి ఐలమ్మ పాటల సీడి ఆవిష్కరణ

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు11/క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కీర్తిస్తూ ప్రముఖ కవి, గాయకుడైన భూదాన్ పోచంపల్లికి చెందిన చీరాల ప్రకాష్ స్వయంగా రచించి పాడిన పాటల సిడిని మంగళవారం ఉప్పల్లోని కే బి ఆర్ స్టూడియోలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేతా ఐలమ్మ,కెబిఎన్ స్టూడియో అధినేత కళాశ్రీ బిక్షం నాయక్,యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఎలిమినేటి నగేష్, రజక సంఘం జిల్లా నాయకులు ఎలిమినేటి ఎలేందర్, వేలిమి నేటి మహేష్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో ఈ నెల 13న ఉద్యోగ మేళా

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 13న ఉద్యోగ మేళా నిర్వహించనున్నారు. వివిధ ప్రైవేట్ సంస్థల్లో ఖాళీగా ఉన్న 100 ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ఈ మేళా ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. కల్వకుర్తిలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఉదయం 10.30 గంటల నుంచి ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్, డిగ్రీ విద్యార్హతలు కలిగిన 25 నుంచి 30 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు ఈ మేళాకు హాజరుకావచ్చని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.15,000 వరకు జీతంతో పాటు ప్రోత్సాహకాలు అందించనున్నట్లు అధికారులు వెల్లడించారు. అర్హత, ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 9666974704, 9885462005 నంబర్లలో సంప్రదించాలని అధికారులు తెలిపారు.

# కమలానగర్ కాలనీలో ఘనంగా పలహారం బండి ఊరేగింపు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జిహెచ్ఎంసి 60వ డివిజన్ కమలానగర్ కాలనీలో నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలహారం బండి ఊరేగింపు కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ (టిఆర్ఎస్) పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. ?ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూపాల్ రెడ్డి, ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, సిద్దల బీరప్ప, రాజిరెడ్డి, మదారి రమేష్ మరియు ఇతర నాయకులు పాల్గొని పలహారం బండి ఊరేగింపులో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ?ఈ సందర్భంగా నవభారత్ యూత్ అసోసియేషన్ నిర్వాహకులు నంద శ్రీనివాస్, అల్లం రమేష్, లప్ప లక్ష్మణ్, గోపిరెడ్డి సాయి మరియు కమిటీ సభ్యులు కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను ఘనంగా సన్మానించి, సాదరంగా స్వాగతం పలికారు. భక్తిశ్రద్ధలతో సాగిన ఈ ఊరేగింపులో కాలనీవాసులు, యూత్ సభ్యులు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.